కూలిపెంచేలా యాక్షన్‌ప్లాన్ ఉండాలి

సంకాపురంలో కూలీలతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నర్సింగరావు

- **అదనపు కలెక్టర్ నర్సింగరావు**

అయిజ రూరల్, మార్చి 15 : ఉపాధి హామీలో పనిచేసే ప్రతి కూలీకి రోజుకి రూ. 300 కూలి వచ్చేవిధంగా యాక్షన్‌ప్లాన్ తయారు చేసి పనులకు మార్కింగ్ ఇవ్వాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని సంకాపురం, బింగిదొడ్డి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఎంపీడీవో వెంకటయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలకు పలు సలహాలు సూచనలు చేశారు. ఎండ తీవ్రత పెరుగుతుండడంతో ఉపాధి పనులకు ఉదయం వేళల్లోనే వెళ్లాలని సూచించారు. పనుల వుతున్న ప్రదేశాల్లో నెట్‌షెడ్డు, తాగునీరు, మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచాలన్నారు. కూలిడబ్బులు చెల్లించే విషయంలో ఎలాంటి అవకతవకలు కాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆయనవెంట పంచాయతీ కార్యదర్శి రమేశ్, ఏపీవో లాలు నాయక్, టెక్నికల్ అసిస్టెంట్ అశోక్, ఫీల్డ్‌అసిస్టెంట్ ఉత్తనూరయ్య, సీనియర్‌మేటీ నాగరాజు, కూలీలు తదితరులు ఉన్నారు.

సురవరం ప్రతాపరెడ్డి పార్కును సంరక్షించాలి

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి టౌన్, మార్చి 15 : జిల్లా కేంద్రంలో 22వ వార్డులో ఉన్న సురవరం ప్రతాపరెడ్డి పార్కును సంరక్షించాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్లఅశోక్ అన్నారు. శనివారం మున్సిపల్ కమిషనర్‌కు బీఆర్ఎస్ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పట్టణంలోని అన్నిపార్కుల మీద ప్రత్యేకదృష్టితో అభివృద్ధి చేసి పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించారన్నారు. అందులో భాగంగా వనపర్తి మొట్టమొదటి శాసన సభ్యులు సురవరం ప్రతాపరెడ్డి జ్ఞాపకార్థం 22వవార్డు (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన) మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి కుమార్తె సింగిరెడ్డి ప్రత్యూష సహకారంతో 2020, సెప్టెంబర్ 9న విగ్రహావిష్కరణ సందర్భంగా పార్కును ఏర్పాటు చేశారన్నారు. నేడు పార్కులో ఎటువంటి ఆలనా పాలనా లేక మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షణ కరువై కళావిహీనంగా తయారైందన్నారు. అందులో ఉన్న మొక్కలు నీళ్లులేక ఎండిపోయి చెత్తా చెదారంతో నిండిపోయిందన్నారు. సురవరం ప్రతాపరెడ్డి పార్కుకు సిబ్బందిని నియమించి మొక్కలు ఎండిపోకుండా, పరిశుభ్రంగా ఉంచేం దుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పార్కు అభివృద్ధి చేస్తే బస్టాప్ ప్రయాణికులు సేదతీరడానికి అవకాశం ఉంటుందన్నారు. కావునవెంటనే చర్యలు తీసుకొని సిబ్బందిని ఏర్పాటు చేసి పార్కును సుందరీకరణ తీర్చిదిద్దాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు జోహేబ్ హుస్సేన్, యుగంధర్‌రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్

వనపర్తిటౌన్, మార్చి 15 : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని రైతు సంఘం కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశాన్ని జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి కిరణ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలన్నారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో రూ.4,300కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శిఆది, జిల్లాసహాయ కార్యదర్శి రామకృష్ణ, వీరన్ననాయక్ పాల్గొన్నారు.

నిబంధనల మేరకే వైద్యం చేయాలి

దవాఖానను తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో

పెబ్బేరు, మార్చి 15 : నిబంధనలకు లోబడే గ్రామీణ వైద్యులు రోగులకు వైద్యం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆలె శ్రీనివాసులు చెప్పారు. శనివారం పెబ్బేరులోని పలుగ్రామీణ వైద్యుల దవాఖానాలు, ప్రైవేటు దవాఖానాలు, ల్యాబ్‌లను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పరిధి దాటి మితిమీరిన వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడ వద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. నిబంధనలను అతిక్రమిస్తే ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని ఆయన వెల్లడించారు. తరచూ తనిఖీ నిర్వహిస్తామని, ఈ పర్యాయం తప్పు చేసినట్లు కనిపిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎం హెచ్‌వో బండారు శ్రీనివాసులు, హెల్త్ ఎడ్యుకేటర్ రవికుమార్, హెల్త్ అసిస్టెంటు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్ కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ॥ 530 Sft. 18-28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.
NT-337315

PLOT FOR SALE
★300 Sq.Yards Plot having High-tension Power Line with East Face at Marlu, MBNR, Rs. 18L. 9700678568.
NT-09423

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

సీఎం రేవంత్‌పై చర్యలు తీసుకోవాలి

- **బీఆర్ఎస్‌వీ నాయకుడు కుర్వపల్లయ్య**

సీఎం రేవంత్‌రెడ్డి పై చట్టపరమైనా చర్యలు తీసుకోవాలని పట్టణ ఎస్సైకు ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్‌వీ నాయకులు

గద్వాల, మార్చి15 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై అనుచిత వాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డిపై చట్టపరమైనా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వపల్లయ్య ఆధ్వర్యంలో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై కల్యాణ్‌రావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రికి పాలన చేతకాక, ప్రతిపక్షనాయకుడు అయిన కేసీఆర్‌పై అవాకులు చవాకులు పేలుతున్నారని ఆరోపించారు. హామీలు అమలు చేయడంలో విఫలమైనా సీఎం అసహనంతో ఇష్టారీతిలో మాట్లాడుతున్నారని, ఇది మంచిపద్ధతి కాదని సూచించారు. స్టేచర్ మీరుకా లేక మార్చురీకి మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ పార్టీని పంపారో యావత్తు తెలంగాణ ప్రజలకు తెలుసని ఈ సందర్భంగా గుర్తుచేశారు. సీఎం అరవడం కాదు మొదట నీ పార్టీ సంసారాన్ని చక్కదిద్దుకోవాలని సూచించారు. ఇంకో సారి కేసీఆర్, గులాబీ పార్టీపై అడ్డగోలు మాటలు మాట్లాడితే తెలంగాణలో తిరగనీయమని హెచ్చరించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అడ్డగోలు మాటలు మాట్లాడితే ప్రజలనుంచి గుణపాఠం తప్పదన్నారు. ఇంకో సారి కేసీఆర్‌పై అనుచితవ్యాఖ్యలు చేస్తే ఊరుకోమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ నాయకులు నరేందర్, రాజు, చక్రవర్తి, మహేశ్, సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ డీకే అరుణ పర్యటన

అమరచింత, మార్చి 15 : మహబూబ్‌నగర్ ఎంపీ అరుణ శనివారం ఆత్మకూర్, అమరచింత మండలాల్లో సుడిగాలి పర్యటన చేపట్టారు. ముందుగా అమరచింత మున్సిపల్ పరిధిలోని ఏడోవార్డు బీసీ కాలనీలో ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ లైట్లను బీజేపీ నాయకులతో కలిసి ప్రారంభం చేశారు. అనంతరం ఆత్మకూర్ మండలంలోని తిప్పుడంపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లాల అధ్యక్షులు సత్యం, పద్మజారెడ్డి, బంగ్లాల క్రిష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

జెండావిష్కరణలో..

మదనాపురం, మార్చి 15 : మండలంలోని గోపన్‌పేట గ్రామంలో బీజేపీ జెండావిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఎంపీ డీకే అరుణ హాజరై జెండా విష్కరించారు. కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు పెంపుపై నిర్ణయం తీసుకోవాలి

వనపర్తి టౌన్, మార్చి 15 : అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ప్రభుత్వ దవాఖాన కార్మికుల వేతనాల పెంపుపై నిర్ణయం తీసుకోవాలని, ఏజెన్సీల విధానం రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సురేశ్ అన్నారు. శనివారం ప్రభుత్వ దవాఖానలో ఎంసీహెచ్‌లో శాని టేషన్ కార్మికుల సమస్యలపై చర్చా గోష్ఠి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెడికల్ కళాశాలలు, జనరల్ దవాఖానలు, జిల్లా, ఏరియా, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లతో కాంట్రాక్టు పద్ధతుల్లో వివిధ ఏజెన్సీల కింద పని చేస్తున్న పారిశుధ్య, పేషెంట్ కేర్, సెక్యూరిటీ, సూపర్ వైజర్ కార్మికులు దశాబ్దాల తరబడి సరైన వేతనాలు అందక వెట్టిచాకిరి గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్మికులు గంధం శ్రీనివాస్, రాజేశ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లను రెగ్యులర్ చేయాలి

గద్వాల అర్బన్, మార్చి 15 : ఐసీడీఎస్‌లో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్‌ల ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ నాయకులు ఏమేలమ్మ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లోని డీడబ్ల్యూ చాంబర్‌లోని డీడబ్ల్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. తక్షణమే ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలన్నారు. లేనిపక్షంలో ఈ నెల 18వ తేదీన కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తామన్నారు.

ఘనంగా కాన్షీరాం జయంతి

వనపర్తి టౌన్, మార్చి 15 : బహుజనుల తొలిపొద్దు కాన్షీరాం అని మహా నీయుల స్ఫూర్తివేధిక నేతలు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో బహుజన నేత కాన్షీరాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజారం ప్రకాశ్, గిరిరాజాచారి, నర్సింహశర్మ పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

మదనాపురం, మార్చి 15 : ఎవరైనా అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని తాసీల్దార్ అబ్రహం లింకన్ అన్నారు. మండలంలోని గోలిందహళ్ళి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన దాదాపు 30 ట్రాక్టర్ల ఇసుకను కను గొన్నారు. శనివారం ఆర్డీ రాజేశ్వరీ, స్థానిక ఎస్సై శేఖర్‌రెడ్డితో కలిసి ఇసుక నిల్వలను గుర్తించి సీజ్ చేశారు.

మద్యం సీసాల ధ్వంసం

ధరూరు, మార్చి 15 : అక్రమ తరలింపులో పట్టుబడిన లిక్కర్ బాటిళ్ళ ధ్వంసం చేయడానికి ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్సై కొండ శ్రీహరి తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు 2023 నుంచి 2024 మధ్యలో వివిధ కారణాల చేత పట్టుబడిన మద్యాన్ని ఎక్సైజ్ శాఖ అధికారుల సమక్షంలో ధ్వంసం చేసినట్లు తెలిపారు.

అంబులెన్స్‌లోనే నిండుగర్భిణి ప్రసవం..

అమరచింత, మార్చి 15 : అంబులెన్స్‌లో నిండు గర్భిణి ప్రసవించిన ఘటన శనివారం తెల్లవారు జామున మండలంలోని క్రిష్ణంపల్లి శివారులో చోటు చేసుకున్నది. కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. మండలంలోని మిట్టనందిమల్లకు చెందిన కుర్వరాకేశ్ భార్య మంజులకు పురిటి నొప్పులతో ఉండడంతో వైద్యులు శిశువు తలకు పెద్దపేగు చుట్టుకుని ఉందన్నారు. జిల్లా దవాఖానకు చేరితే ఆపరేషన్ చేసి సుఖంగా ప్రసవం చేయవచ్చునని సూచించడంతో 108 కు ఫోన్‌చేయగా అక్కడినుంచి జిల్లా దవాఖానకు తరలిస్తుండగా క్రిష్ణంపల్లి శివారులో నొప్పులు ఎక్కువ కావడంతో ఈఎంటీ టెక్నిషన్ యశోద కుటుంబసభ్యుల సాయంతో సెల్‌ఫోన్ లైట్ వెల్తురులో మహిళకు ప్రసవం చేశారు. ఆమె మగబిడ్డను జన్మించి తల్లిబిడ్డ క్షేమం ఉండడంతో అనంతరం వైద్యుల సూచనలతో అమరచింత ప్రభుత్వ దవాఖానలో చేర్పించారు.

కృష్ణానదిపై వంతెన నిర్మాంచాలని

అమరచింత, మార్చి 15 : ఆత్మకూర్ నుంచి జూరాల గ్రామం మీదుగా కృష్ణానదిపై వంతెన నిర్మాణం చేపడితే వనపర్తి, గద్వాల్, నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రజలకు దూరభారంగా తగ్గి ప్రయాణం సౌకర్యంగా ఉంటుందని శనివారం ఆత్మకూర్ మండలానికి వచ్చిన మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణకు ఆత్మకూర్ ప్రజలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణవాసి అనిల్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఆత్మకూర్, అమరచింత, చిన్నచింతకుంట, నర్వ తదితర మండలాలకు చెందిన ప్రజలు గద్వాల్ మీదుగా రాయచూర్‌కు వెళ్లాలంటే 30 నుంచి 50కిలోమీటర్లకుపైగా ప్రయాణం చేయాల్సి వస్తుందన్నారు.

అలా కాకుండా ఆత్మకూర్ నుంచి జూరాల గ్రామం మీదుగా కృష్ణానదిపై వంతెన నిర్మాణం చేపడితే 20 కిలోమీటర్లకు పైగా దూరం తగ్గుతుందన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో అనిల్‌కుమార్‌గౌడ్ వారిలో ఆయన పాటు పలువురు పట్టణవాసులు ఉన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించాలి

- **గద్వాల కలెక్టర్ సంతోష్**

కలెక్టర్‌కు జ్ఞాపికలను అందదేస్తున్న సరస్వతి పాఠశాల యాజమాన్యం

ఎర్రవల్లి చౌరస్తా, మార్చి15 : ప్రతి విద్యార్థికి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని కలెక్టర్ సంతోష్ తెలిపారు. శనివారం మండలంలోని సరస్వతి పాఠశాల వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ ప్రతిభను పట్టుదల నిరంతర శ్రమ, దృఢసంకల్పం పెంపొందించుకుంటే జీవితంలో ఏ లక్ష్యమైన సాధిస్తారని తెలిపారు. సరస్వతి పాఠశాల గ్రామీణ ప్రాంతంలోని సీబీఎస్సీ పాఠశాల గా అభివృద్ధి చెందినట్లు తెలిపారు. అనంతరం గత ఏడాది సీబీఎస్సీ పదోతరగతి టాపర్ తైబా విద్యార్థులకు తల్లిదండ్రులకు కలెక్టర్ మెమోంటోలు అందజేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ నరేశ్, సరస్వతి పాఠశాల చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కంప్యూటర్‌ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలి

ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఏఐ కంప్యూటర్‌ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంతోష్ తెలిపారు. మండలంలోని కొండేరు గ్రామంలో పీఎస్ పాఠశాలలో కలెక్టర్ సంతోష్ ఏఐ కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈవో అమీర్ పాషా, హెచ్ఎం శ్రీనివాసులు, జిల్లా అధికారి ఎస్తర్‌రాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ మేధస్సు ద్వారా విద్యాబోధన

అయిజ, మార్చి 15 : ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా విద్యాబోధన చేపట్టేందుకు చర్యలు తీసుకుంటుందని ఎంఈవో రాములు అన్నారు. శనివారం మండలంలోని ఉత్తనూర్ ప్రాథమిక పాఠశాలలో ఏఐ విద్యా బోధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జీహెచ్ఎం సోమశేఖర్‌రెడ్డి, పీఎస్ హెచ్ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు మల్లేష్, చంద్రకళ, పారిజాత, పర్వీన్ బేగం, రీసోర్స్‌పర్సన్స్ బాలకృష్ణ, సుకుమార్ పాల్గొన్నారు.

విషయ పరిజ్ఞానం పెంచుకోవాలి

పెద్దమందడి, మార్చి 15 : ఏఐ ఆధారిత బోధనతో నాణ్యత అభ్యసనాన్ని కొనసాగిస్తూ విషయ పరిజ్ఞానాన్ని, సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ఎంఈవో విష్ణు, కాంప్లెక్స్ హెచ్ఎం శాంతన్న అన్నారు. శనివారం మండలంలోని మనిగిల్ల ప్రాథమిక పాఠశాలలో ఏఐ విధానాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తిరుపతిరెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐ ల్యాబ్‌ల ప్రారంభోత్సవం

గట్టు, మార్చి 15 : అర్టిఫిషియల్ ఇంటలీజెన్స్‌తో విద్యమరింత పురోగతి సాధిస్తుందని ఎంఈవో నల్లారెడ్డి ఆకాంక్షించారు. తప్పెట్ల మెఱుస్సు ఎంపీపీఎస్‌లో హైస్కూల్, పీఎస్ హెచ్ఎంలు ఆగస్టీన్, రఘులక్ష్మణ్ ఆధ్వర్యంలో ఏఎక్స్ఎల్-ఏఐ కార్యక్రమంలో భాగంగా హ్యాండ్స్ ఆన్ యాక్టివిటీని శనివారం ప్రారంభించారు.

మల్దకల్‌లో...

మల్దకల్, మార్చి 15 : కృత్రిమ మేధతో పఠనా సామర్థ్యాలు మెరుగు పడనున్నాయని ఎంఈవో సురేశ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్‌ను ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, ఎంఈవో సురేశ్‌లు ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్ఎం రిజ్వాన, ఉపాధ్యాయులు జరీనా బేగం, బజారన్న, ఈశ్వరమ్మాయి, లక్ష్మి, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తనూర్‌లో ఏఐ విద్యాబోధనను ప్రారంభిస్తున్న ఎంఈవో రాములు

ఏఐ ల్యాబ్ ప్రారంభోత్సవంలో ఎంపీడీవో, ఎంఈవోల దృశ్యం

వినియోగదారుల చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ న్యాయమూర్తి రజిని

వనపర్తి టౌన్, మార్చి 15 : ప్రతి పౌరుడు వినియోగదారుల చట్టాలపై అవగాహన కలిగి చెల్లించిన రుసుముకు తగిన వస్తువులను, సేవలను పొందాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయ మూర్తి రజిని అన్నారు. శనివారం అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల హక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని గ్రామీణ అభివృద్ధి సంస్థలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వినియోగదారుల చట్టంపై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ.. వస్తువులను కొనుగోలు చేసిన అదేవిధంగా సేవలను కొను గోలు చేసిన మనం చెల్లించిన రుసుముకు తగిన నాణ్యతతో కూడిన వస్తువులు కానీ సేవలు కానీ లభించకపోతే వినియోగదారుల కమిషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. వస్తువులను విక్రయించడానికి తప్పుదోవ పట్టించే మోసపూరిత ప్రకటనలను ఇచ్చిన సంస్థలపై కూడా వినియోగదారులు ఫిర్యాదు చేస్తే వినియోగదారుల రక్షణ చట్టం 2019 ప్రకారం మోసపూరిత ప్రకటనలు ఇచ్చిన వారికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ.10లక్షల వరకు జరిమానా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, సఖి కేంద్రం నిర్వాహకురాలు కవిత, సఖి లీగల్ సెల్ కౌన్సిల్ డి.కృష్ణయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సస్పెన్షన్ ఎత్తివేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

పాన్‌గల్, మార్చి 15 : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలురఉన్నత పాఠశాలలో ఇటీవల జరిగిన ఇద్దరు ఉపాధ్యాయుల సస్పెన్షన్, మరోఇద్దరు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం జిల్లా ఉన్నతాధికారుల తప్పుడు నిర్ణయమని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సందెకాత్రీక్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పవన్‌కుమార్ బీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి దాస్‌లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో వాస్తవ పరిస్థితిని తెలుసుకునేందుకు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలను సందర్శించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. పాఠశాలలో వాస్తవానికి జరిగిన ఘటనలు వేరని, ప్రచారం వేరే జరిగిందన్నారు. పాఠశాలలో వార్షికోత్సవ సంబురాల్లో కొంతమంది విద్యార్థులు తప్పుదోవ పడుతుంటే ఒకే గదిలో అబ్బాయిలు, అమ్మాయిలు కలిసి ఉండడం గమనించినవంటి ఉపాధ్యాయులు వారిని క్రమశిక్షణలో ఉంచేందుకు ప్రయత్నిస్తుంటే అలాంటి ఉపాధ్యాయులపై అధికారులు చర్యలు తీసుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. డీఆర్‌డీవో ఉమాదేవి, ఎంఈవో శ్రీనివాసులు తప్పులు రిపోర్టులు సమర్పించారని ఆరోపించారు. వెంటనే ఉపాధ్యాయుల సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థిసంఘం నాయకులు కల్యాణ్, శ్రీను, స్వామి, ఆదిప్రభాస్, అశోక్, రామకబుష్ణ, లక్ష్మణ్, జానీ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల షెడ్లను తొలగించరాదు

షెడ్లను తొలగిస్తున్న మున్సిపల్ అధికారులు

వనపర్తి టౌన్, మార్చి 15 : చెప్పులు కుట్టి జీవించే వారిపై మున్సిపల్ అధికారుల ప్రతాపం ఆపాలని సీపీఐ పట్టణ కార్యదర్శి రమేశ్, జిల్లా నేతలు గోపాలకృష్ణలు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని షాపింగ్ మాల్స్ ఎదుట షెడ్లు నిర్మించుకొని చెప్పులు కుట్టి జీవించే చర్మకారులపై సానిటరీ ఇన్‌స్పెక్టర్ సిబ్బంది తొలగించిన చర్మకారుల షెడ్లు, బండలను వారు పరిశీలించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో డ్రైనేజీలను ఆక్రమించి నిర్మించిన మెట్లను, బ్లాక్ అయిన డ్రైనేజీని పరిశీలించి మాట్లాడారు. షెడ్లను తొలగించకుండా డ్రైనేజీని శుభ్రం చేసే అవకాశం ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగా చెప్పులు కుట్టే దళితులను అక్కడి నుంచి పంపేయాలన్న దురుద్దేశమే అధికారులలో కనిపిస్తుందన్నారు. దౌర్జన్యంగా షెడ్లను తొలగించే ప్రయత్నం చేస్తే ప్రజాస్వామ్య పద్ధతిలో వివిధ ఆందోళన రూపాలలో ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. సీసీఐనేత చిన్న కురుమన్న, కార్మికులు శాంతయ్య, వెంకటేశ్వర్లు, నజీర్, భాగ్యమ్మ పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై గ్రామస్తుల ఫిర్యాదు

వడ్డేపల్లి, మార్చి 15 : వెంకట్రామనగర్‌లో రెండేండ్లుగా విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ గోపాల్‌ను తొలగించి గ్రామంలో అందరికి ఆమోద యోగ్యమైన వ్యక్తిని నియమించాలని శనివారం గ్రామస్తులు రామలింగం, వాసు గౌడ్, రంగన్న, రంగస్వామి, ఆంజనేయులు తదితరులు ఎంపీడీవో రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. కొలతల ప్రకారం కూలీ చెల్లించడం లేదని, హాజరు సక్రమంగా వేయడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే మరోవర్గానికి చెందిన ఎల్లప్ప, శంకర్, దేవేంద్ర, ఆంజనేయులు, నర్సింహరెడ్డి, మధు తదితరులు గ్రామానికి ఫీల్డ్ అసిస్టెంటుగా గోపాల్‌నే నియమించాలని వినతిపత్రం అందజేశారు. ఇరువర్గాల అభిప్రాయాలను పరిశీలించిన ఎంపీడీవో విలేకర్లతో మాట్లాడుతూ.. పది రోజులపాటు కొంకల ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణను వెంకట్రామనగర్ గ్రామానికి ఇన్‌చార్జ్‌గా నియమిస్తామన్నారు. గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేసి ప్రజలందరికీ ఆమోద యోగ్యమైన వారిని నియమిస్తామని తెలిపారు.

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

రాజోళి, మార్చి 15 : ప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు ఫైలట్ ప్రాజెక్ట్ అమలు చేస్తూ విద్యార్థులకు అందిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో భగీరథరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్